జులై 24,

హైదరాబాద్.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) పథకంపై క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. హాజరైన వ్యవసాయ శాఖ కమీషనర్ యం. జగన్మోహన్, అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, కామన్ సర్వీస్ సెంటర్ (CSC) స్టేట్ ఎగ్జిక్యూటివ్, ఇతర అధికారులు.

రైతు సోదరులు PMFBY పథకం క్రింద బీమా ప్రీమియంను గడువులోగా చెల్లించాలి. రైతులకు ఈ పథకంపై అవగాహన కల్పించడానికి వ్యవసాయ శాఖ ద్వారా ఇదివరకే కరపత్రాలు, గోడపత్రికలు ముద్రించి గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది. PMFBY పథకంలో రైతులు ప్రీమియం చెల్లించడానికి ఆఖరు తేదీలు వరి (అగస్టు 31), బత్తాయి (అగస్టు 9), మిర్చి (జులై 31) మరియు ఇతర అన్ని రకాల పంటలకు జులై 31 ( పత్తి, ఆయిల్ ఫామ్ కు గడువు ముగిసింది). ఈ గడువులోగా ప్రీమియం చెల్లించిన రైతులకు ప్రకృతి వైపరిత్యాలతో పంట నష్టపోతే నిబంధనల ప్రకారం పరిహారం అందుతుంది. ప్రీమియం చెల్లించని రైతులకు బీమా వర్తించదు, పరిహారం అందదు.

బ్యాంకుల ద్వారా రుణం తీసుకునే రైతులందరికి బీమా ప్రీమియం మొత్తంను బ్యాంకులే మినహాయించుకుంటాయి. బ్యాంకు రుణం తీసుకోని (నాన్ లోని ఫార్మర్స్) రైతులు తమ మండలంలోని కేంద్ర ప్రభుత్వం వారి కామన్ సర్వీస్ సెంటర్ (CSC) కేంద్రాలలో గడువులోగా ప్రీమియంను చెల్లించగలరు.

2015-16 వానాకాలం, యాసంగికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా ప్రీమియం రూ. 70.49 కోట్లను చెల్లించింది. దీనికి గాను బీమా కంపెనీలు రూ. 258.52 కోట్ల పరిహారం రైతులకు బ్యాంకు ఖాతాల ద్వారా అందిస్తాయి. అదేవిదంగా 2017 వానాకాలంలో రూ 222.55 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించింది, బీమా కంపెనీలు రూ. 496.98 కోట్లను రైతులకు అందించనున్నాయి.

మొత్తం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 293.03 కోట్ల ప్రీమియం చెల్లించింది, బీమా కంపెనీలు రైతులకు రూ. 755.50 కోట్ల నష్టపరిహారం అందించనున్నాయి. త్వరలోనే ఈ మొత్తం బ్యాంకుల ఖాతాల ద్వారా ఆయా రైతులకు చెల్లించబడును.

2017-18 యాసంగిలో అకాల వర్షాలు, వడగళ్ళతో నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ మరియు గణాంక శాఖలు బీమా కంపెనీలకు పంపడం జరిగింది. బ్యాంకులు, బీమా కంపెనీలు రైతుల వివరాలను సరిచూసి తెలిపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ప్రీమియంను సత్వరమే చెల్లించడానికి సిద్దంగా ఉన్నది. తదుపరి తక్కువ కాలంలోనే రైతులకు ఈ నష్టపరిహారం అందుతుంది.